# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ద్వారకామయి నగర్ లోని నూతన నిర్మాణ భవనంలో వాచ్ మెన్ గా పని చేసే మాదగాని శ్రీరాములు, తండ్రి: బిక్షం, వయస్సు 44 సంవత్సరాలు స్వగ్రామం:తాళ్ళపుసలపల్లి గ్రామం, కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా అనే అతను 4 వ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు జారి పడడంతో గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకుని వెళ్లగా అప్పటికే చనిపోయినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపినారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీస్ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించినారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

మంగళవారం 7 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10





-ఉద్దెమర్రి శిల్పా ఇన్ ఫ్రా టెక్ సంస్థకు షోకాజ్ నోటీసులు

-యాజమాన్యం గడువులోగా స్పందిస్తుందా....? లేక అధికారులు బుల్డోజర్లకు పని చెబుతారా...?

-పశ్నార్థకంగా విజ్లింగ్ వుడ్స్ ప్రాజెక్ట్ భవితవ్యం

# రియల్ ఎస్టేట్ అక్రమాలపై ...
# మున్సిపల్ కమిషనర్ సీరియస్

**శామీర్ పేట్, ఏప్రిల్ 06,**(ప్రజాజ్యోతి) అర్థబలం, అంగబలాలతో ఏమైనా చేసుకోవచ్చనే ధీమాతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు.కింది స్థాయి అధికారులను మచ్చిక చేసుకుంటూ కొందరు రియల్టర్లు ధనార్జన కోసం యథేచ్ఛగా చట్ట విరుద్ధ కార్యకలాపాలను సాగిస్తున్నారు. దొడ్డి దారిలో వెంచర్లు, ఫామ్‌ల్యాండ్ ఏర్పాటు చేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫామ్‌ల్యాండ్ల అమ్మకాలు సాగిస్తూ కొనుగోలు దారులను నిండా ముంచుతున్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో అడ్డగోలు వ్యవహారాలు జోరుగా సాగుతున్నాయి. రోడ్ల పక్కనున్న భూముల్లో సిమెంట్ పలకలతో కాంపౌండ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు.నిబంధనలు గాలికొదిలేసి, అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా వదిలేది లేదని మూడుచింతలపల్లి మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి వార్డులో 'శిల్పా ఇన్‌ఫ్రా టెక్' సంస్థ నిర్వహిస్తున్న 'విజ్లింగ్ వుడ్స్' ప్రాజెక్టుపై అధికారులు కొరడా ఝులిపించారు.

## పల్లె దవఖానాలో ప్రభుత్వ వైద్యులను నియమించాలి

- సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మడ్డి సురేష్
- వైద్యుల సమస్యపై కలెక్టర్ తక్షణమే స్పందించాలి
- ప్రభుత్వ వైద్యులు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు
- కురుమిద్దలో హెల్త్ సబ్ సెంటర్, పల్లె దవఖాన సందర్శన



## డబిల్‌పురం పరశురాంకు 'దళితరత్న' అవార్డు

– 18 ఏళ్ల అకుంఠిత దీక్షకు లభించిన గుర్తింపు

– ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఆయన చూపిన చొరవకు ఈ అవార్డు ఒక మకుటం



# కాటేదాన్ లో ఘనంగా బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం

### -పార్టీ కార్యాలయం వద్ద బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్ గౌడ్, నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాసోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బిజెపి పార్టీ కార్యాలయం తోపాటు బాబు రెడ్డి నగర్, మైలార్దేపల్లి విలేజ్ లో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ డివిజన్లోని ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి బిజెపి జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్యామాప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై,దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి,పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ఆచరిస్తూ... అటల్, అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శనంలో.. అమిత్ షా , జేపీనాడ్డా నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన బిజెపి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు మద్దతుదారులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నరగూడెం మల్లా రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, విజయ్ కుమార్, నాయకులు జోగి రవి ,రావుల భాస్కర్, నరసింహ, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి, నాయకులు అడికే జనార్దన్, మహేందర్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్,శంకర్ రెడ్డి, పాండు యాదవ్, రావుల భాస్కర్, తలారి చిన్న, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి,రాజ్ కుమార్, ఉడుత లక్ష్మీ, జయంతి, భారతి, అంజమ్మ, శ్రవణ్ కుమార్, ఎన్ను శంకర్ రెడ్డి, మజార్ భాయ్, షకీల్, రాజేష్,అంజి, శ్రీకాంత్ రెడ్డి,రామారావు, చంద్రశేఖర్, నందు,గంజి అంజి, రామకృష్ణ, నర్సింహ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో విద్యను అభ్యసించాలి

### - ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాటు అందజేత



**మేడ్చల్, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** నేటి విద్యార్థులే రేపటి భావిభారత భవిష్యత్తు అని ఎల్లంపేట మున్సిపాలిటీ 24 వ వార్డు కౌన్సిలర్ వచ్చపల్లి అర్చన శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ఎల్లంపేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకునే 150 విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, కంబాక్సును కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అర్చన వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి విద్యనభ్యసించి అధిక మార్కులు సాధించాలని చెప్పారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ప్రతి అంశాన్ని ఎక్కువ రోజులపాటు గుర్తుపెట్టుకోవచ్చని అన్నారు. కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు హనుమంతరావు, ఆరో వార్డు కౌన్సిలర్ మహేశ్వరి రాజేష్, పాఠశాల చైర్మన్ జ్యోతి, హెడ్మాస్టర్ కవిత, బిజెపి సీనియర్ నాయకులు హేమలత తదితరులు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది

### శ్రీ చైతన్య పాఠశాలల దిల్ సుఖ్ నగర్ జోన్ ఏజీఎం వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన గురూజీ రమేష్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)** నవ మాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి,తన రక్తాన్ని చెమటగా మార్చి తన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం ఆరాటపడే తండ్రి వీళ్ళ రుణం బిడ్డలు ఎన్నటికీ తీర్చుకోలేనిదని, తల్లిదండ్రులు బిడ్డల మధ్య ఉన్న ఆ అనుబంధం చాలా గొప్పదని,రక్త సంబంధం లేకపోయినా తల్లిగా లాలిస్తూ,తండ్రిగా దండిస్తూ వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులకు దక్కడం గొప్ప విషయమని అందుకే మాతృదేవోభవ పితృదేవోభవ అంటూ ఆ తరువాత స్థానం ఆచార్యదేవోభవ కు కల్పించారని శ్రీ చైతన్య పాఠశాలల దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీ చైతన్య పాఠశాల తుర్కయంజాల్ బ్రాంచ్ లో పాదపూజ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శమంతకమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం వెంకట్ రెడ్డి, మరో విశిష్ట అతిథి గురూజీ రమేష్ విచ్చేసి పాదపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులను కుర్చీలో కూర్చోబెట్టి పాదాలు కడిగి ఆ నీళ్లను నెత్తిపై చల్లుకున్నారు. తల్లిదండ్రుల నుదుటిపై బొట్టు పెట్టి మంగళ హారతులు పడుతూ తల్లిదండ్రుల సేవలో తరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డలను గుండెలకు హత్తుకుని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలంటూ ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఏజీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల గొప్పదనాన్ని బిడ్డలకు తెలియజేసేందుకు పాదపూజ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తమ తల్లిదండ్రులపై బిడ్డలకు గౌరవం, ప్రేమానురాగాలు కలిగించేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం గురూజీ రమేష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం వెంకట్ రెడ్డి తల్లిదండ్రులు విద్యార్థుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు శమంతకమణి మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం విద్యను బోధించడమే తమ లక్ష్యం కాదని, కుటుంబ సభ్యుల మధ్య రక్త సంబంధాల విలువను తెలియజెప్పడం కూడా తమ బాధ్యత అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ బిడ్డల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యానికి తమ పిల్లలను అప్పగించామని, వారి ఆధ్వర్యంలో తమ పిల్లల భవిష్యత్తు బంగారు బాటలు వేసుకుంటుందని నమ్మకం రెట్టింపు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జితేందర్, డీన్ నవ్య, ప్రైమరీ కోఆర్డినేటర్ పరిమళ, ఏవో చంద్రశేఖర్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రీతి, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఘనంగా బుచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు

### - పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన టీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరంపల్లి బుచ్చిరెడ్డి జన్మదిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్టింగ్ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ కార్తిక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తిక్ రెడ్డి,బుచ్చిరెడ్డి చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ బుచ్చిరెడ్డి ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న నిస్వార్థ నాయకుడని కొనియాడారు. స్థానిక ప్రజల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి నాయకులు పార్టీకి బలంగా నిలుస్తారని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్నగాండు రాజేందర్, కొనమొల్ల శ్రీనివాస్, సాలివేంద్రి వెంకట్ రెడ్డి, మడపాటి నరేందర్, హన్మంతు ముదిరాజ్, సాయి గౌడ్, చరణ్, పవిత్రసాగర్, రమేష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వీధిన రెపరెపలాడిన బిజెపి జెండా

### బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎలిమినేటి నరసింహారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ( బిజెపి) పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కయంజాల్ బిజెపి పార్టీ మున్సిపల్(జిహెచ్ఎంసి 53,56 డివిజన్) అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వాడ వాడల బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఇంజాపూర్ చౌరస్తాలో, తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశభక్తి జాతీయత సుశాసనం అనే మహోన్నత సిద్ధాంతాలతో 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపించబడిందన్నారు. పార్టీ ఆవిర్భవించిన తొలినాళ్లలో చిన్న పార్టీగా ఉండి ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని నిలిచిందన్నారు. క్రమక్రమంగా ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొంటూ నేడు ప్రపంచ స్థాయిలో అతిపెద్ద రాజకీయ పార్టీలో ఒకటిగా రూపుదిద్దుకుందన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ భావజాలానికి ప్రేరణగా అటల్ బిహారీ వాజ్ పై దూరదృష్టి నాయకత్వం, లాల్ కృష్ణ అద్వానీ కృషితో బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా బలం పుంజుకుందన్నారు. నేడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి పారదర్శకత సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా చేసుకొని దేశాన్ని ముందుకు నడిపిస్తూ ప్రతి వర్గానికి సముచిత న్యాయం చేస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గ్రామీణ అభివృద్ధి నుండి డిజిటల్ ఇండియా వరకు స్వచ్ఛభారత్ నుండి ఆత్మనిర్భర్ భారత్ వరకు ప్రతి రంగంలో దేశాన్ని బలోపేతం చేసే దిశగా పార్టీ కృషి కొనసాగుతుందన్నారు. ప్రతి కార్యకర్త నిబద్ధత త్యాగం సేవాభావంతో భవిష్యత్తులో కూడా బిజెపి పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులకు పార్టీ శ్రేణులకు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోర్టల్ అప్ దోపిడి ని అరికట్టాలి...సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఏ.అశోక్



**బాలానగర్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గం లోని వై జంక్షన్ లో ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ ల ఆధ్వర్యంలో లో సీఐటీయూ పిలుపు లో భాగంగా పోర్టల్ అప్ దోపిడీ ని అరికట్టాలి సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఏ.అశోక్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంద రూపాయలకు 19రూపాయలు దోచుకోవడం బాధాకరం అని, తెలంగాణ రాష్ట్రము లో పోర్టల్ అప్ ని బంద్ చెయ్యాలని కార్మికులకు రాష్ట్రప్రభుత్వం అప్ ను ఏర్పాటు చెయ్యాలని కార్మికులను ఆదుకోవాలని అని మాట్లాడారు. కార్మికులు ఈఎంఐ లతో కార్మికులు ట్రాన్స్పోర్ట్ వెకిల్స్ కొనుకోని డీజిల్ ధరలు పెరుగుతుంటే జీవనం సాగడం మే కష్టం లా ఉంది అంటే మరో పక్క ప్రయివేటు స్కూల్ ల ఫీజులు లక్షలలో, వైద ఖర్చులు చెప్పలేనంత ఉంటున్నాయి. ఇన్ని కష్టాలు పడుతు వాహనాలు నడుపుతుంటే పోర్టల్ వాడు మమ్మల్ని నట్టేట దోపిడీ చేస్తున్నారు. కార్మికుల పక్షాన ఎర్ర జెండా సీఐటీయూ ఉంటుందని, పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, కార్మికులు కనకయ్య, శ్రీశైలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు భరోసా ఇచ్చిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 06.(ప్రజా జ్యోతి):** జూబ్లీ బస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వ్యాపారుల దుకాణాలను ఇటీవల కంటోన్మెంట్ బోర్డు అధికారులు కూల్చివేశారు. అదే ప్రదేశంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి తిరిగి వారికి దుకాణాలు కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. దీంతో తమ జీవనోపాధి కోల్పోయిన చిరు వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బాధిత వ్యాపారుల అభ్యర్థన మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సోమవారం కూల్చివేసిన దుకాణాల ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభం అయ్యే వరకు అదే ప్రదేశంలో తాత్కాలికంగా దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా కంటోన్మెంట్ సీఈఓతో మాట్లాడతానని తెలిపారు. అలాగే ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా వ్యాపారులు తమ దుకాణాలను కొనసాగించేందుకు ట్రాఫిక్ అధికారులతో కూడా చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### తోటకూర వజ్రేష్ యాదవ్ ను కలిసిన హబ్సీగూడ నేతలు



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా తాను ఎంపికవ్వడంలో ప్రధాన పాత్ర పోషించిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ను వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి హబ్సీగూడ డివిజన్ జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ గుండు రాజన్న, పుల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరి వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 06.(ప్రజా జ్యోతి):** టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం కండ్లకోయలోని నిమ్మల కన్వెన్షన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తన అనుచరులతో కలిసి హాజరై హరి వర్ధన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ, హరి వర్ధన్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

### - జెండా ఆవిష్కరించిన ఏనుగుల తిరుపతి





**బోయిన్ పల్లి, ఏప్రిల్ 6. ప్రజా జ్యోతి:** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయినిపల్లి 262 డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం పై బీజేపీ జెండాను ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు. పార్టీ స్థాపకులు మరియు మహానేతలకు ఘన నివాళులు అర్పిస్తూ, ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ సేవే లక్ష్యంగా బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన బీజేపీ సాధారణ కార్యకర్తల శక్తితో ఎదిగి దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించిందని నాయకులు పేర్కొన్నారు. ప్రారంభంలో కేవలం రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన పార్టీ, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ అభివృద్ధి సాధించిందన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయగా, ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా బీజేపీ విజయపథంలో ముందుకు సాగుతోందన్నారు. "సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్" సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతికి బీజేపీ కట్టుబడి ఉందని తెలిపారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించి కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, రవికుమార్ గౌడ్, రాజు గౌడ్, పప్పు పటేల్, వేణుగోపాల్ రెడ్డి, శంకర్, సంతోష్ గౌడ్, మనోజ్, రఘు, శేఖర్, రమేష్, అమర్ గౌడ్, సాయి గౌడ్, కార్తీక్, హర్జిత్ సింగ్, గిరీష్, మనీష్, శిరీష్, తేజ, లక్ష్మి, శ్రీధర్ యాదవ్, శ్రీకాంత్, వెంకటేష్, మహేందర్, అనిల్, మధు, శ్రీను, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యకర్తల త్యాగాలు దేశానికి ఆదర్శం

### - బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ భూదేవి హిల్స్ కాలనీలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించి, సీనియర్ నాయకులు, కృషి చేసిన కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కుమార్ యాదవ్, బీజేపీ పార్టీ బలానికి మూలస్తంభం కార్యకర్తలేనని పేర్కొన్నారు. "పార్టీ అధికారంలో ఉన్నా లేక పోయినా, ఎన్నో సంవత్సరాలుగా కార్యకర్తలు నిస్వార్థంగా కృషి చేస్తూ పార్టీ ఎదుగుదలకు తమ వంతు సేవలందిస్తున్నారు. వారి త్యాగాలు నిజంగా గొప్పవే," అని ఆయన అన్నారు. దేశం కోసం ధర్మం పట్ల బీజేపీ కార్యకర్తలు ఎప్పుడూ నిబద్ధతతో ఉంటారని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ముందుండి పోరాడి దేశాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన తెలిపారు. ఈ నిబద్ధతే ప్రజలను బీజేపీ వైపు ఆకర్షిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా బీజేపీ రోజు రోజుకి బలపడుతోందని, పార్టీ విస్తరణ వేగంగా కొనసాగుతోందని కుమార్ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని, అందులో ఆల్విన్ కాలనీ డివిజన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, రామరాజు, దుర్గ ప్రసాద్, మహేందర్, పున్నా రెడ్డి, ఎత్తరి రమేష్, తిరునగరి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రజనీష్, శేఖర్, నరసింహ, శైలేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

### - పడకల్ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

### - పడకల్ గ్రామ అభివృద్ధికి రూ. 1 కోటి 25లక్షల మంజూరు



**తలకొండపల్లి ఏప్రిల్06 (ప్రజాజ్యోతి):** మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయంమని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి రూ. 10లక్షల రూపాయలతో మంజూరు చేయబడిన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సోమవారం కొబ్బరి కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలు ఆత్మ గౌరవంగా ఉండాలని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించిందన్నారు. డ్వాక్రా మహిళా సంఘాల అభివృద్ధి ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ నూతన భవనాన్ని సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. మహిళా సమాఖ్య భవనాలలో మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యకలాపాలకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పడకల్ గ్రామంలో అంతర్గత డ్రెయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణం తదితర గ్రామంలో ఫలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 1కోటి 25లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వేసవికాలంలో కరెంటు సమస్యలు ఉంటే వెంటనే మండల అధ్యక్షునికి సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల కోరిక మేరకు బీటీ రోడ్డును వెంటనే ప్యాచ్ వర్క్ చేయిస్తానని హామీ ఇచ్చారు. సీసీ రోడ్లు, పశువుల ఆసుపత్రి, అండర్ డ్రైనేజీలు, ఇనుప పోల్స్ తొలగించడం వంటి పనులు త్వరలో పూర్తయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తుల కోరిక మేరకు చెరువు మరమ్మతులను చేపట్టడానికి సంబంధిత ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి వేసవి కాలంలో పనులు పూర్తి చేయాలని, వర్షాకాలం వచ్చే లోపల మళ్లీ నాకు సమస్య ఉత్పన్నం కావద్దని హెచ్చరించారు. తదనంతరం గ్రామంలో ఎర్పాటు చేసిన హెల్త్ క్యాంపుకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించి రోగులకు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వినీల సంజీవ్ యాదవ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్, చెర్ల వెంకట్ రెడ్డి, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి, మాజీ ఎంపిటీసి జోగు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, ఎస్సీ సెల్ చైర్మన్ చెన్నకేశవులు, మాజీ ఎంపీటీసి నర్సమ్మ, మాజీ సర్పంచ్‌లు పయ్యావుల రమేష్ యాదవ్, కాడమోని శ్రీశైలం, పీఆర్ఏఈ పరమేష్, ఏపీఎం రామస్వామి వార్డు సభ్యులు, గ్రామ మహిళా సంఘం సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తీసుకుంటుంది

**- నియోజకవర్గంలోని పార్కులు, జిమ్ లు అధ్వానంగా తయారయ్యాయి**

**- మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన పార్కులు, జిమ్ములు అద్వాన్యంగా తయారయ్యాయని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూకట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ముందుకు వెళుతూ ఇబ్బందులు పాలు చేస్తుందని, ప్రధానంగా ప్రజలు దోమలు, మంచినీరు, అస్తవ్యస్త రోడ్లతో ఇబ్బందులు పాలవుతున్నారని, దోమల బెడద పెరిగిపోయి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యలకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు ఆ సమస్యను తెలియపరిచి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఏమైనా ఇబ్బంది ఉన్నాయెడల తనను సంప్రదించాలని తెలిపారు. గత పది ఏళ్ల కాలంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని, జరిగిన అభివృద్ధి పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పార్కులు ఓపెన్ జిమ్లు, అస్తవ్యస్తంగా తయారయ్యాయని, పార్కుల్లో కనీసం మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని ప్రజల్లో తిరుగుతూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ బడ్జెట్ లో సంక్షేమైనా 40 లక్షల రూపాయలు

**- హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ (6)రోడ్ నెంబర్ (7) లక్షల రూపాయల సిమెంటు రోడ్లు**

**- కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకాలు చేసుకోవడం శోచనీయం**



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్లో సాంక్షన్ అయిన 40 లక్షల రూపాయల భవాని నగర్ సిమెంట్ మెయిన్ రోడ్డు హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ 6 7లలో లక్షల రూపాయల సిమెంటు రోడ్లకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకాలు చేసుకోవడం శోచనీయం. ఈ సందర్భంగా భవాని నగర్ మెయిన్ రోడ్డు పై ప్రెస్ మీట్ ఏర్పాటుచేసిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సాక్షాదారాలతో 80 లక్షల రూపాయల నిధులు ఎవరి బడ్జెట్లో వచ్చాయో చూపించడం జరిగింది డివిజన్లో కాంగ్రెస్ వారు ఇప్పటి వరకు తెచ్చిన మూడు రోడ్లకు నేను కనీసం కూడా మీకు అభ్యంతరం చెప్పలేదని రాలేదని అలాంటప్పుడు మేము మంజూరు చేయించినటు వంటి పనుల వద్ద మీరు పాలాభిషేకాలు చేయడం తగదని తెలియజేయడం జరిగింది మెడల మల్లికార్జున్ గౌడ్ మేకల ముత్యం రెడ్డి రామకృష్ణ భూపాల్ రెడ్డి మధుసూదన్ రెడ్డి ఎర్రం శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్ కట్ట బుచ్చన్న గౌడ్ రాంచందర్ మక్తాల శేఖర్ గౌడ్ రాజబాబు జయరాజ్ మంగోల్ శివ హరిప్రసాద్ వాసు రోహిత్ శ్రీనివాస్ నరసింహ శేఖర్ రెడ్డి మల్లేష్ ఈశ్వర్ ఫైయజ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను ప్రోత్సహించేలా స్కూల్ బ్యాగుల పంపిణీ

**- క్రికెట్ టోర్నమెంట్ విజేత డిఎస్జి జట్టు సభ్యులు**

**- ఫైజ్ మనీతో విద్యార్థులకు సేవా కార్యక్రమాలు**



**యాచారం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** విజేతగా నిలిచిన క్రికెట్ జట్టు సభ్యులు తమకు బహుమతిగా లభించిన ప్రైజ్ మనీతో విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ధర్మన్నగూడలో ఇటీవల ముగిసిన డిపీఎల్ సీజన్ – 6 క్రికెట్ టోర్నమెంట్లో డిఎస్జి జట్టు విజేతగా నిలిచి ప్రైజ్ మనీ సాధించింది. జట్టుకు లభించిన ప్రైజ్ మనీని జట్టు సభ్యులు విద్యార్థుల సేవార్థం వినియోగించి ధర్మన్నగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం జట్టు సభ్యులంతా మాట్లాడుతూ తామంతా ఇదే పాఠశాలలో విద్యనభ్యసించామని చెప్పారు. చదువుకున్న పాఠశాలకు సాయం అందించాలని సంకల్పించి విద్యార్థుల మెరుగైన భవిష్యత్తును ఆకాంక్షిస్తూ వారికి ప్రోత్సాహంగా ఉండేలా ప్రైజ్ మనీతో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశామన్నారు. ప్రైజ్ మనీ గెలవడంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని హెచ్ఎం రాందేవ్ రాజ్ అన్నారు. జట్టు సభ్యులను గ్రామస్తులు ప్రశంసించి కొనియాడారు. కార్యక్రమంలో పాండు చారి, గోపాలకృష్ణ, యాదగిరి, రమేష్, వినయ్, సురేష్ శివ, నరేష్ ఇతర జట్టు సభ్యులు పాల్గొన్నారు.

# పూడూరు కలగా వెంకటేష్ శర్మకు అర్చక అవార్డు

**మేడ్చల్, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ సర్కిల్ పరిధి పూడూరుకు చెందిన అర్చక గురుస్వామి కలగా వెంకటేష్ శర్మకు అయ్యప్పస్వామి జయంతి పురస్కరించుకుని రాష్ట్ర అయ్యప్ప స్వామి సేవార్తి ఐక్యవేదిక ఆధ్వర్యంలో అవార్డు,ప్రశంసాపత్రం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీశ్వరులు శంకరభారతి స్వామి నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేష్ శర్మను ఘనంగా సన్మానించి ఉత్తమ అర్చక ప్రశంసా పత్రం అందజేశారు. అయ్యప్ప సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్న తన సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ఇలాంటి అవార్డులు దోహదపడతాయని వెంకటేష్ శర్మ అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా వెంకటేష్ శర్మకు పలువురు గ్రామస్తులు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.



# భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గం చిలుకనగర్ డివిజన్లోని ఆదర్శనగర్ కాలనీలో బిజెపి సీనియర్ నాయకులు పుప్పాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్యోదయ సిద్ధాంతాలను – (మొదట దేశం, తరువాత పార్టీ చివరగా వ్యక్తి) అనే సిద్ధాంతాలు నమ్మి నిరంతరం కృషి చేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పార్టీ, ప్రపంచ విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న పార్టీ అంచలంచలుగా ఎదుగుతూ నేడు మూడో పర్యాయం వరసగా అధికారం చేపట్టిన భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ కు పలుగుల యాదగిరికీ ఆకుల ఆంజనేయులు కు అజయ్ గుప్తా కు రామ్ రాజు యాదవ్ కు నల్లు పురుషోత్తం రెడ్డి కి శాలువాతో సత్కరించడం జరిగింది భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో నాగు నరసింహ శ్రీనివాసు,పలుగుల వెంకటేష్,అశోక రెడ్డి బిక్షపతి అమర్ పాల్గొన్నారు.

# టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో తుంగతుర్తి రవి



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, కర్రె రాజేష్ శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,పన్నాల శ్రీనివాస్ రెడ్డి,బండి రాళ్ల భాస్కర్,కవిడె కుమార్, ముదిగొండ రమేష్,రంజిత్ కుమార్ రెడ్డి,పవన్ గౌడ్, సోమయ్య,శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం కండ్లకోయ లోని నిమ్మల కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టిపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని హరివర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల విజయశ్రీనివాస్‌కు 'దళితరత్న' పురస్కారం

- ఘనంగా సన్మానించిన వివిధ పార్టీల నాయకులు
- నిబద్ధత గల వ్యక్తులకు ఇటువంటి పురస్కారాలు లభించడం గర్వకారణం : తుడుం రమేష్ బాబు



**మేడ్చల్, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** భారత మాజీ ఉపప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, మేడ్చల్ మార్కెట్ డైరెక్టర్ ఎర్రోళ్ల విజయశ్రీనివాస్ ప్రతిష్ఠాత్మకమైన 'దళితరత్న' అవార్డును అందుకున్నారు. సమాజ సేవలో ఆయన అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా విజయశ్రీనివాస్ ఈ అవార్డును గెలుచుకున్న సందర్భంగా, ఎమ్మార్పీఎస్ నాయకుడు తుడుం రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో సోమవారం శాలువ కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుడుం రమేష్ బాబు మాట్లాడుతూ విజయశ్రీనివాస్ వంటి నిబద్ధత గల వ్యక్తులకు ఇటువంటి పురస్కారాలు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నతమైన అవార్డులతో పాటు పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం దళితరత్న అవార్డు గ్రహీత ఎర్రోళ్ల విజయశ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు తన గుర్తింపుతో పాటు తన బాధ్యతను మరింత పెంచిందని, నిరంతరం ప్రజల సేవలో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొంట యాదయ్య, తొంట సుధాకర్, తొంట నరేందర్, దమ్మన్నగారి ప్రభాకర్, కె. శేషిధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ఇష్టంతో విద్యను అభ్యసించాలి

- ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాటు అందజేత



**మేడ్చల్, ఏప్రిల్ 6 (అక్షరకలం):** నేటి విద్యార్థులే రేపటి భావిభారత భవిష్యత్తు అని ఎల్లంపేట మున్సిపాలిటీ 24 వ వార్డు కౌన్సిలర్ వచ్చపల్లి అర్చన శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ఎల్లంపేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకునే 150 విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, కంబాక్సను కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అర్చన వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి విద్యనభ్యసించి అధిక మార్కులు సాధించాలని చెప్పారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ప్రతి అంశాన్ని ఎక్కువ రోజులపాటు గుర్తుపెట్టుకోవచ్చని అన్నారు. కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు హనుమంతరావు, ఆరో వార్డు కౌన్సిలర్ మహేశ్వరి రాజేష్, పాఠశాల చైర్మన్ జ్యోతి, హెడ్మాస్టర్ కవిత, బిజెపి సీనియర్ నాయకులు హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా ఉప్పల్ డివిజన్ బిజెపి కార్యాలయం నందు డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో భారత్ మాత శ్యాం ప్రసాద్ ముఖర్జీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ల చిత్రపటాలకు పూలు వేసి పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మ రెడ్డి చోలేటి బ్రహ్మాచారి డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ నామ శ్రవణ్ ఉపాధ్యక్షులు బసవరాజు అంజి రెడ్డి బిజెపి సీని యర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ జూలూరి శ్రీధర్ గుప్తా మద్దెల పద్మ గుర్వయ్య వెంకట్ జయరాం నిశాంత్ రాజు గోపాల్ రావు జిల్కపల్లి మహేష్ ప్రకాశ్ పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ అక్రమాలపై మున్సిపల్ కమిషనర్ సీరియస్

- ఉద్దెమర్రి శిల్పా ఇన్‌ఫ్రా టెక్ సంస్థకు షోకాజ్ నోటీసులు
- యాజమాన్యం గడువులోగా స్పందిస్తుందా....? లేక అధికారులు బుల్డోజర్లకు పని చెబుతారా...?
- ప్రశ్నార్థకంగా విజ్లింగ్ వుడ్స్ ప్రాజెక్ట్ భవితవ్యం








**శామీర్ పేట్, ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి)** అర్థబలం, అంగబలాలతో ఏమైనా చేసుకోవచ్చనే ధీమాతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. కింది స్థాయి అధికారులను మచ్చిక చేసుకుంటూ కొందరు రియల్టర్లు ధనార్జన కోసం యథేచ్ఛగా చట్ట విరుద్ధ కార్యకలాపాలను సాగిస్తున్నారు. దొడ్డి దారిలో వెంచర్లు, ఫామ్‌ల్యాండ్ ఏర్పాటు చేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫామ్‌ల్యాండ్ల అమ్మకాలు సాగిస్తూ కొనుగోలు దారులను నిండా ముంచుతున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో అడ్డగోలు వ్యవహారాలు జోరుగా సాగుతున్నాయి. రోడ్ల పక్కనున్న భూముల్లో సిమెంట్ పలకలతో కాంపౌండ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. నిబంధనలు గాలికొదిలేసి, అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా వదిలేది లేదని మూడుచింతలపల్లి మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి వార్డులో 'శిల్పా ఇన్‌ఫ్రా టెక్' సంస్థ నిర్వహిస్తున్న 'విజ్లింగ్ వుడ్స్' ప్రాజెక్టుపై అధికారులు కొరడా ఝులిపించారు.

**అనుమతులు నిల్.. నిర్మాణాలు ఫుల్ :**

సర్వే నంబర్ 96 లో భారీ ఎత్తున వెంచర్ వేసి, ఆడంబరమైన ప్రకటనలతో సామాన్యులను ఆకర్షిస్తున్న ఈ సంస్థ, కనీస మున్సిపల్ అనుమతులు లేకుండానే నిర్మాణాలను కొనసాగిస్తున్నట్లు క్షేత్రస్థాయి తనిఖీల్లో తేలింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, నిబంధనలను బేఖాతరు చేస్తున్న తీరుపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కమిషనర్ సీరియస్... సంస్థకు షోకాజ్ నోటీసులు :**

మున్సిపల్ కమిషనర్ జె. పవన్ కుమార్ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మీరు చేపడుతున్న నిర్మాణాలకు సంబంధించి నోటీసు అందిన 3 రోజుల్లోగా అనుమతి పత్రాలు చూపించకపోతే, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం–2019 ప్రకారం నిర్మాణాలను కూల్చివేస్తామని నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు.

**అక్రమంగా రోడ్లు, ప్రహరీల నిర్మాణం**

సాగు భూముల్లో రోడ్లు వేస్తున్నారు. ఆపై ప్రీకాస్ట్ పలకలతో ప్రహరీలు వేస్తున్నారు. సాగు భూముల్లో వాణిజ్య అవసరాలకు రోడ్లు, ప్రహరీలకు అనుమతి లేదు. మరి అధికారులేం చేస్తున్నారనేది ఇక్కడ ప్రశ్నార్థకంగా మారింది. మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో సాగు భూములు ఎక్కువ శాతం రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోనే ఉన్నాయి. సాగు భూములను విధ్వంసం చేస్తూ అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

**పెట్టుబడిదారులు జాగ్రత్త ! :**

భారీ బోర్డులు, ఆకర్షణీయమైన గేట్వేలు చూసి మోసపోవద్దని, అనుమతులు లేని వెంచర్లలో పెట్టుబడులు పెడితే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. అధికారుల నోటీసులతో ఇప్పుడు 'విజ్లింగ్ వుడ్స్' ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. సంస్థ యాజమాన్యం గడువులోగా స్పందిస్తుందా ? లేక అధికారులు బుల్డోజర్లకు పని చెబుతారా అన్నది ఇప్పుడు ముడుచింతలపల్లిలో హాట్ టాపిక్‌గా మారింది.

# సమయపాలన పాటించని ప్రభుత్వ బడి పంతులు

### ఉదయం7:55 నిమిషాలు దాటిన పాఠశాలకు చేరుకోని అధ్యాపకులు
### విద్యార్థుల భవిష్యత్తు పై నిర్లక్ష్యపు ధోరణి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ బడుల్లో ప్రభుత్వం అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత విద్యాబోధన అందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని భావించి తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చితే సదరు పాఠశాల ఉపాధ్యాయులు కనీసం సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తూ తమ పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేస్తున్నారని జిహెచ్ఎంసి కుంట్లూరు( గ్రామం) డివిజన్ పరిధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలు ప్రేయర్ కు ముందు ఒక్క నిమిషం లేటుగా వచ్చిన బుక్స్ బ్యాగ్ తో సహా ప్రక్కన నిల్చోబెట్టి పనిష్మెంట్ ఇచ్చే ఉపాధ్యాయులు మరి వారెందుకు సమయపాలన పాటించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఉదయం కనీసం 7:45 గంటలకు పాఠశాలకు చేరుకోవలసిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు గం:7:55 దాటినా కూడా స్కూలుకు చేరుకోకపోవడంతో విద్యార్థులు ఇలా స్కూల్ ప్రాంగణంలో ఆడుకుంటూ కనిపించారు. ప్రభుత్వం పాఠశాలల్లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయం7:45 నిమిషాల నుండి సుమారు మధ్యాహ్నం12 గంటల వరకు ఒంటిపూట బడులను నిర్వహిస్తుంది. ఈ 4 గంటల సమయం కూడా విద్యార్థుల భవిష్యత్తు కోసం స్కూల్ సిబ్బంది కేటాయించకపోవడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందనే ప్రచారం ఎండ మావేనా అంటూ నిట్టూరుస్తున్నారు. కంచె చేను మేస్తే కాపు ఏమి చేయును అనే చందంగా విద్యార్థులకు సమయం విలువను తెలియజేయవలసిన అధ్యాపకులు వారే సమయ పాలన పాటించకపోతే విద్యార్థులకు ఏమి మెసేజ్ పంపిస్తున్నట్లు అని, విద్యార్థుల భవిష్యత్తుపై పాఠశాల అధ్యాపక బృందానికి ఎంత ప్రేమ ఉందో వారి సమయపాలనను బట్టి అర్థమవుతుందని వారు అంటున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని వారి నివాసంలో నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ప్రజలు పలు సమస్యలపై అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సరఫరా వంటి సమస్యలపై వారిని కలిసి వినతి పత్రాలను అందించారు.. వారు తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నిటిని తక్షణమే పరిష్కరించారు. మరికొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

# ఉప్పల్ హిల్స్ కురుమనగర్ లో 2 కోట్ల 50 లక్షల తో అభివృద్ధి పనులు ప్రారంభం

**-అభివృద్ధి పనులను పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారుఅందులో భాగంగానే సోమవారం పరమేశ్వర్ రెడ్డి రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ హిల్స్ లో విస్తృతంగా పర్యటించారు ఉప్పల్ హిల్స్ కాలనీఎసమాధాన్ సొసైటీ కురుమనగర్ లో 1 కోటి 72 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, 72 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు ఉప్పల్ హిల్స్,కురుమనగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో దుర్గం నవీన్ అబ్బయ్య సుధాకర్ యాదవ్,గోవింద్ కుమారస్వామి,శ్రీనివాస్ రెడ్డి సల్లా ప్రభాకర్ రెడ్డి,మహేందర్ సుధాకర్ యాదవ్,గోవింద్ కుమార్ రాజు చారి,శ్రీనివాస్ గౌడ్ గోవిందు ఎం సుధాకర్ రెడ్డి . సత్యనారాయణ చారి . అక్కురవి టి శ్రీనివాస్ రెడ్డి పి మహేందర్ కే బీరయ్య అమృత రాజ్ కుమార్ అమృత రమేష్ కే రమేష్ యాదవ్ కే మధు గోవింద్ కొమురయ్య స్వామి గోవిందు ఎం సుధాకర్ రెడ్డి సత్యనారాయణ చారి అక్కురవి టి శ్రీనివాస్ రెడ్డి పి మహేందర్ కే బీరయ్య. .అమృత రాజ్ కుమార్ మహేందర్ సంజయ్ అనిత మేడం విమల్ హుస్సేన్ కుమార్ వెంకటేష్ ఆటో చందు పూల చందు శ్రీనివాస్ నరేష్. అమృత రమేష్ ,కే రాజు. కేసని మల్లేష్. సందీప్. నరసింహ గౌడ్. మల్లయ్య. ఎల్లయ్య. కృష్ణ. కే రమేష్ యాదవ్ . కే మధు . గోవింద్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# నిజాంపేట్ సర్కిల్లోని అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలి

**-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి )** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్, నిజాంపేట్, బాచుపల్లిలోని అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలని నిజాంపేట్ సర్కిల్ ఏర్పాటు చేసి ప్రజవానిలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో అనేక చోట్ల మున్సిపల్ చట్టలకు వెతిరేకంగా అక్రమ షెడ్లు వేస్తున్న నిజాంపేట్ సర్కిల్ అధికారులు టౌన్ ప్లానింగ్ సిబ్బంది కీ ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు అని వారు గుర్తు చేశారు. కనుక వెంటనే అక్రమ షెడ్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, టి. రత్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ వీకర్ సెక్షన్‌లో పౌర సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన

**- నీటి నిల్వ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలకు ఆదేశాలు -- పరిశుభ్రతపై అవగాహన**



**అల్వాల్ , ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి )** అల్వాల్ సర్కిల్ లోని రాజీవ్ వీకర్ సెక్షన్ ప్రాంతంలోనివాసితులు ఎదుర్కొంటున్న పౌర సమస్యలను పరిష్కరించేందుకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులు సమేతంగా ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో డీసీ భోగేశ్వర్, ఎస్‌డబ్ల్యూ డీఈ సత్యనారాయణ, ఎస్ఎఫ్ఏలు, ఆరిఫ్, హనుమంత్, సాజిద్, ఆదిత్య తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నివాసితులు కొత్త చెరువు (గుర్రపు టెక్క) నుండి హైసింథ్ తొలగింపు అనంతరం తమ ఇళ్లలోకి నీరు చేరుతున్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను గమనించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి,



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ప్రాంతంలో నీటి నిల్వ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, సౌకర్యం దృష్ట్యా ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించాలని ఆమె స్పష్టం చేశారు.అదే విధంగా, ప్రాంత పరిశుభ్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, స్వచ్ఛ ఆటోల ద్వారా క్రమం తప్పకుండా అందజేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.ఈ సందర్శనలో అధికారులు, ప్రజల సమస్యలను నేరుగా విని, తగిన పరిష్కార మార్గాలను సూచించడం స్థానికులకు ధైర్యం కలిగించింది. ప్రజల సహకారంతోనే ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.

# డీసీసీ మాజీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**- శుభాకాంక్షలు తెలియజేసిన హబ్సిగూడ కాంగ్రెస్ నాయకులు**



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** మేడ్చల్ మల్కాజిగిరి మాజీ డీసీసీ అధ్యక్షులు టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిమ్మల కన్వెన్షన్ లో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ భూపతి రెడ్డి నర్సారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు హరివర్ధన్ రెడ్డి కి శాలువా తో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ గుండు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తలకొండపల్లి ఏప్రిల్06 (ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని తలకొండపల్లి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుమని రవి గౌడ్ అన్నారు.బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షుడు తిరుమని రవి గౌడ్ అధ్యక్షతన మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో బిజెపి జెండా ఎగురవేసీ భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ..అటల్ బిహారీ వాజ్‌పేయి,లాల్ కృష్ణ అద్వానీ నేతృత్వంలో 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపించబడిందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం "అంత్యోదయ" స్ఫూర్తితో పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా గృహ నిర్మాణం,ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు,ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత,పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఆర్థిక సహాయం హర్ ఘర్ జల్ ద్వారా తాగునీటి సరఫరా వంటి పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయని తెలిపారు.మోదీ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని కొనియాడారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఆయన తెలిపారు.రాబోయే కాలంలో కూడా కేంద్రంలో బిజెపి జెండానే ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికులుగా పనిచేయాలని ఆయన అన్నారు.ఆయన మండల ప్రజలకు బిజెపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి



శానమోని పాండు,దుగ్గపురం తిరుపతయ్య,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి కుమార్,బిజెపి జిల్లా నాయకులు పెరుమాళ్ళ రాజు,బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి హరికాంత్,బీజేవైఎం తాలూకా కన్వీనర్ పద్మ అనిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి మహేష్,పెదయ్య,నూకం మహేష్,పుట్ట నాగరాజు,పోలే కిరణ్,బోళ్ల శ్రీను,ఠాగూర్,తుమ్మ శ్రీను,యాదయ్య,కళ్యాణ్,మార్చ శివ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్**




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** వేసవి తాపంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. సోమవారం చందానగర్ లోని పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై హోప్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో ప్రజలు అధిక మొత్తంలో మంచి నీళ్ళు తాగాలన్నారు. వేసవిలో మంచినీళ్ళు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,రాజశేఖర్, శాంతి భూషణ్ రెడ్డి,మారం వెంకట్,శంకర్ ముదిరాజ్, మారం ప్రసాద్, శ్రీనులతో పాటు పీజేఆర్ స్టేడియం వాకర్స్ తదిరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐడియా డెవలప్‌మెంట్ బూట్‌క్యాంప్ ప్రారంభం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ఐడీఈ బూట్‌క్యాంప్ ఎడిషన్ 3, ఫేజ్ 1 సోమవారం ఘనంగా ప్రారంభమైంది. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, ఏఐసీటీఈ ఎంఓఈ,ఇన్నోవేషన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమాన్ని మైక్రోసాఫ్ట్ ప్రొడక్ట్ మేనేజర్ అశోక్ బగాడే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా అశోక్ బగాడే మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వినూత్న ఆలోచనలతో కూడిన వ్యాపారవేత్తల,అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు తమ ఐడియాలను వాస్తవ రూపంలోకి తెచ్చేందుకు ఈ బూట్‌క్యాంప్ ఒక గొప్ప వేదిక అని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ సిహెచ్. శ్రీశైలం రెడ్డి మాట్లాడుతూ.. యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వ విభాగాల సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాసుల రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ఐదు రోజుల్లో లభించే నిపుణుల సలహాలను ఉపయోగించుకుని తమ ఆలోచనలకు రూపకల్పన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఓఈ ఇన్నోవేషన్ సెల్ మేనేజర్ డాక్టర్ భీమ లింగేశ్వర రెడ్డి, వధ్వానీ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ నారా కల్యాణి, శ్యామ్ పెరికా, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.లక్ష్మయ్య, కన్వీనర్ డాక్టర్ సుమన్ మిశ్రా,ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. సుమారు 250 మందికి పైగా విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

## డీసీసీ మాజీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**- శుభాకాంక్షలు తెలియజేసిన హబ్సిగూడ కాంగ్రెస్ నాయకులు**



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** మేడ్చల్ మల్కాజిగిరి మాజీ డీసీసీ అధ్యక్షులు టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిమ్మల కన్వెన్షన్ లో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ భూపతి రెడ్డి నర్సారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు హరివర్ధన్ రెడ్డి కి శాలువా తో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ గుండు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# వేదాద్రి ఆలయ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు

**- ఆలయాల పునరుద్ధరణతోనే గ్రామాలు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతాయి**

**- రూ.3కోట్ల ప్రొసిడింగ్ పత్రాన్ని ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తికి అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



**తలకొండపల్లి ఏప్రిల్06 (ప్రజాజ్యోతి):** ఆలయాల పునరుద్ధరణతోనే గ్రామీణ ప్రాంతాలు పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ఎత్తైన గుట్టపై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ అభివృద్ధికి టూరిజం శాఖ నుండి రూ. 3కోట్ల రూపాయలు మంజూరు చేయబడింది. ఈ సందర్భంగా సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి మంజూరు చేయబడిన రూ. 3కోట్ల రూపాయల ప్రొసిడింగ్ పత్రాన్ని ప్రజాప్రతినిధులు,నాయకుల సమక్షంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆలయాల పునరుద్ధరణతోనే గ్రామీణ ప్రాంతాలు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో స్థానిక వనరులు పెరిగి గ్రామాలు ఆర్థిక పురోగతిని సాధిస్తాయన్నారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా వెల్జాల్‌లో మంద సుమిత్రరాములు ఇందిరమ్మ ఇంటి గృహా ప్రవేశ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరై ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టిన దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం వారు ఎమ్మెల్యేతో పాటు పలువురు ముఖ్య నాయకులను శాలువాతో సన్మానించారు. మండలములోని వెల్జాల్,మాదాయిపల్లి, చౌదర్ పల్లి గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేయబడిన చెక్కును ఎమ్మెల్యే చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. తదనంతరం మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఆరీఫ్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా ముదిరాజ్,కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వినీల సంజీవ్ యాదవ్,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెర్ల వెంకట్ రెడ్డి,ఎండీ. అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. ఆరిఫ్ నాయకులు ఏ. అంజయ్య గౌడ్,మాజీ ఎంపీటీసిలు అంబాజీ,జోగు రమేష్,మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,నర్సింలు,అజీజ్,రేణురెడ్డి,ప్రదీప్ రెడ్డి,ఆవంచ నరసింహారెడ్డి,విజయ్‌కుమార్,గోపాల్,శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు,భాస్కర్,రాజేందర్ రెడ్డి,రాజు,శ్రీను,సుభహాన్,నాగేష్,లింగం యాదవ్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## రామంతాపూర్ డివిజన్లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** రామంతాపూర్ డివిజన్ లో 47వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశ నిర్మాణంలో నిస్వార్థంగా సేవలందించి త్యాగాలు చేసిన వ్యవస్థాపక సభ్యులను గుర్తు చేసుకుంటూ జెండా ఆవిష్కరించిన రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 47 ఏళ్ల ప్రస్థానంలో బిజెపి కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని దేశభక్తి, జాతీయత అనే భావజాలంతో పనిచేస్తున్న పార్టీ అని, తెలంగాణలో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పాలన అవినీతి మయ మని, అ పార్టీలు ప్రజలను వంచించాయని ప్రధాని మోడీ నాయకత్వంలోని బిజెపి మాత్రమే తెలంగాణకు నిజమైన అభివృద్ధి తీసుకురాగలరని తెలిపి అందరికీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, ముత్తునేని జగదీష్,రేవు నర్సింహా కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, గుండె బిక్షపతి, వెంపటి శ్రీనివాస, సంకూరి కుమార స్వామి, దర్శనల సుధాకర్, ఉలిగొండ నారాయణ దాస్, చంద్రమౌళి, వేముల తిరుపతియ్య, పలుగుల అంజయ్య పటేల్, తమ్మలి రవి, శైలేందర్, సురేష్ శర్మ, ఉమాదేవి, గోసుల మధు, వెంపటి రామ్ రాజ్, రామలింగయ్య, కొమురవెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఐజీ విగ్రహం వద్ద బీజేపీ స్థాపన దినోత్సవం ఘనంగా

**-46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ**

**--సేవా భావంతో ముందుకు సాగుదాం**

**అల్వాల్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి )** ఓల్డ్ అల్వాల్ లోని ఐజీ విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి, బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. అనంతరం దేశభక్తి నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ వేడుకలకు బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చింతల మాణిక్య రెడ్డి, మాధవ్, శ్రీనివాస్ వర్మ, కార్తిక్ గౌడ్, కృష్ణా రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, అనిల్‌కుమార్, లక్ష్మణ్, రామ్ మోహన్, చాందిల్, సచిన్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారి సమక్షంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ వేడుక ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, బీజేపీ స్థాపకులు చూపిన మార్గంలోనే పార్టీ ముందుకు సాగుతూ దేశ అభ్యున్నతికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందని వివరించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అన్ని



రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నదని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రాంత ప్రజలకు మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు.

# చలో యాదవ్ హైదరాబాద్ బిసి ఐక్యవేదిక

### - బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** హలో యాదవ్ చలో హైదరాబాద్ యాదవ రాజకీయ సదస్సుకు హృదయపూర్వక ఆహ్వానం తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఏప్రిల్ 13న నిర్వహించే యాదవ్ జేఏసీ భారీ రాజకీయ సభను విజయవంతం చేయాలని బేరి రామచంద్ర యాదవ్ పిలుపు. హైదరాబాద్ బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఏప్రిల్ 13వ తేదీన యాదవ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాదవ రాజకీయ సదస్సుకు యాదవులందరికి బీసీ లందరికీ హృదయపూర్వక ఆహ్వానం తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. "యాదవ్‌లపై కొనసాగుతున్న రాజకీయ అన్యాయాన్ని ఇక సహించం ఐక్య శక్తితో హక్కులు సాధించాలి 13న జరగనున్న యాదవ్ జేఏసీ మహాసభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్, శేరిలింగంపల్లిలో యాదవ్ జేఏసీ మీడియా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించబడనున్న యాదవ్ జేఏసీ భారీ రాజకీయ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం యాదవ్ సమాజంలో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన సూచించారు. సభ నిర్వహణ కమిటీ సభ్యులు, యాదవ్ జేఏసీ చైర్మన్ డా. దాసరి అజయ్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ డా. చిలుకల శ్రీనివాస్ యాదవ్ సభను ఉద్దేశించి కీలక ప్రసంగాలు చేస్తారనీ గుర్తు చేశారు. దేశంలోనే పెద్ద సామాజిక వర్గాలలో ఒకటైన యాదవ్ సమాజం సంఖ్యలో బలంగా ఉన్నప్పటికీ, రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాలలో అన్యాయానికి గురవుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ్‌లలో ఐక్యత లేకపోవడం,సమన్వయం లేకపోవడం వల్లే మనకు రావలసిన హక్కులు ఇతర వర్గాల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికీ యాదవ్ సమాజం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించబడుతోంది తప్ప, అధికారంలో సరైన భాగస్వామ్యం కల్పించడం లేదని వారు తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి,తరువాత పూర్తిగా మర్చిపోతున్న రాజకీయ నాయకుల ద్వంద్వ వైఖరిని ఎండగట్టేలా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. యాదవ్‌లకు రావలసిన కార్పొరేషన్ నిధులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం, నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఇవ్వకపోవడం, యాదవ్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించకుండా ఆలస్యం చేయడం, ప్రభుత్వ స్థాయిలో సరైన గుర్తింపు లేకపోవడం ఇవన్నీ యాదవ్‌లపై జరుగుతున్న వ్యవస్థాగత అన్యాయానికి ఉదాహరణలని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజా ప్రతినిధులు యాదవ్‌లను కేవలం ఓట్ల కోసం మాత్రమే ఉపయోగించుకుని, అధికారంలో భాగస్వామ్యం ఇవ్వకుండా కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదవ్‌లకు సరైన ప్రాతినిధ్యం లభించాలంటే ఐక్య శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని, చిన్నచిన్న విభేదాలను పక్కన పెట్టి ఒకే వేదికపైకి రావాలని సూచించారు. యాదవ్ జేఏసీ ఈ దిశగా చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. బీపీ మండల్ వర్ధంతి,ఉద్యమానికి ప్రేరణగా ఈ నెల 13వ తేదీన బీసీల పితామహుడు బీపీ మండల్ గారి వర్ధంతి సందర్భంగా ఈ మహాసభ నిర్వహించబడుతుందని తెలిపారు. మండల్ బీసీల హక్కుల కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ మహాసభను విజయవంతం చేయడానికి ప్రతి యాదవ్ నాయకుడు,కార్యకర్త తండోపతండాలుగా హాజరై చరిత్ర సృష్టించాలని పిలుపునిచ్చారు. ఈ సభ యాదవ్ సమాజ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే కీలక వేదికగా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శివశంకర్ యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి యాదవ్,కుమార్ యాదవ్, వంశీ యాదవ్, రాజు యాదవ్,కిరణ్ యాదవ్, నిఖిల్ యాదవ్,విక్కీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డబిల్‌పురం పరశురాంకు 'దళితరత్న' అవార్డు

**- 18 ఏళ్ల అకుంఠిత దీక్షకు లభించిన గుర్తింపు**

**- ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఆయన చూపిన చొరవకు ఈ అవార్డు ఒక మకుటం**



**మేడ్చల్, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జిహెచ్ఎంసి పరిధిలోని మేడ్చల్ సర్కిల్ కార్యాలయం పరిధిలో గల కిష్టాపూర్ గ్రామానికి చెందిన డబిల్‌పురం పరశురాం ప్రతిష్ఠాత్మకమైన 'దళితరత్న' అవార్డును అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

**18 ఏళ్ల అకుంఠిత దీక్షకు లభించిన గుర్తింపు**

గత 18 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ, ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా జాతి ప్రయోజనాలే లక్ష్యంగా పని చేస్తున్న మేడ్చల్ జిల్లా యువసేన అధ్యక్షుడు డబిల్‌పురం పరశురాంకు దళితరత్న పురస్కారం లభించింది. గతంలో గ్రామ ఉపాధ్యక్షుడిగా, మేడ్చల్ మండల యువసేన అధ్యక్షుడిగా, మేడ్చల్ మండల అధ్యక్షుడిగా 8 ఏళ్ల పాటు విశేష సేవలు అందించిన పరశురాం, ప్రస్తుతం జిల్లా యువసేన అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఆయన చూపిన చొరవకు ఈ అవార్డు ఒక మకుటంగా నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై. అశోక్, ఎంఆర్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మరియు మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ సమక్షంలో ఈ అవార్డును అందుకున్నారు. అనంతరం డబిల్‌పురం పరశురాం మాట్లాడుతూ సమాజ సేవలో, ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల పోరాటంలో అలుపెరగని కృషి చేసినందుకు గాను తమకు ఈ గౌరవం దక్కడం పట్ల అవార్డు గ్రహీతలు సంతోషం వ్యక్తం చేశారు.

# పల్లె దవఖానాలో ప్రభుత్వ వైద్యులను నియమించాలి

**- సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మడ్డి సురేష్**

**- వైద్యుల సమస్యపై కలెక్టర్ తక్షణమే స్పందించాలి**

**- ప్రభుత్వ వైద్యులు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు**

**- కురుమిద్దలో హెల్త్ సబ్ సెంటర్, పల్లె దవఖాన సందర్శన**

**యాచారం, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** కురుమిద్ద సిపిఎం గ్రామం కమిటీ ఆధ్వర్యంలో కురుమిద్దలోని హెల్త్ సబ్ సెంటర్ పల్లె హాస్పిటల్ ను సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మడ్డి సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ..గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పల్లె హాస్పిటల్లో ప్రభుత్వ డాక్టర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలికంగా అప్పుడప్పుడు ప్రజలు జ్వరం బారిన పడితే ఆశ వర్కర్లు డోలో టాబ్లెట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. గ్రామంలో దాదాపు 4,000 మంది పైగా జనాభా కలిగి ఉన్నారని వృద్ధులకు వికలాంగులకు జ్వరం వస్తే యాచారం ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాల్సి వస్తుందని చెప్పారు. సమస్యపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి హెల్త్ సబ్ సెంటర్ పల్లె హాస్పిటల్ లో ప్రభుత్వ వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు. రోగులకు ఉచిత టాబ్లెట్లు, ఉచిత సిరప్ లు, టెస్టులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. లేని క్రమంలో ప్రజల్ని చైతన్యం చేసి కలెక్టరేట్ ను ముట్టడిస్తామని చెప్పారు.



## లక్ష్యంతో ముందుకు సాగాలి.. ఇష్టంతో చదవాలి

### - చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే లక్ష్యంతో ముందుకు సాగుతూ ఇష్టంతో చదవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి సూచించారు. పామేన శివారులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన 'కలకృతి' కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కల్యాణి యాదగిరి, అత్తెల్లి మనీషా అనంత్ రెడ్డితో కలిసి విద్యార్థులకు పట్టభద్రుల పత్రాలు అందజేసి సత్కరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తేనే విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. పాఠశాల దశలోనే బలమైన పునాది ఏర్పడుతుందని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి గుర్తింపు పొందవచ్చని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని ఉపాధ్యాయుల బోధనను శ్రద్ధగా వినాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులను ప్రోత్సహించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్కృతి స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు అత్తెల్లి శశిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నిరంజన్, ప్రిన్సిపాల్ రెహానా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అల్వాల్ పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

### - వేసవి వేడిలో ప్రజలకు సేవా పర్మో ధర్మ సంస్థ తాగునీటి సదుపాయం



**అల్వాల్, ఏప్రిల్ 6( ప్రజా జ్యోతి )** సేవా పర్మో ధర్మ సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు అల్వాల్ పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రం (తాగునీటి సదుపాయం) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు, సిబ్బంది మరియు పరిసర ప్రాంత ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అల్వాల్ పోలీస్ స్టేషన్ అడ్మిన్ తరుణ్, ఎస్సై దేవేందర్ మరియు రాఘవేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని, ముఖ్యంగా వేసవిలో తాగునీటి అవసరం ఎంత ముఖ్యమో గుర్తు చేశారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలను అందించడంలో సేవా సంస్థల పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. సేవా పర్మో ధర్మ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, "సేవే పరమో ధర్మః" అనే సిద్ధాంతంతో సమాజానికి సేవ చేయడం తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, సేవా పర్మో ధర్మ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేసవిలో ఇలాంటి చలివేంద్రాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత



**తలకొండపల్లి ఏప్రిల్06 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో మారేమోని నరసింహ ఆదివారం అకస్మాత్తుగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి సునంద అంజయ్య సహకారంతో రూ. 3వేల రూపాయలు బాధిత కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సోమవారం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవంచ నర్సింహారెడ్డి,వార్డు సభ్యులు మీ సేవ మల్లేష్,నూకం శేఖర్,కుమ్మరి ఆంజనేయులు యూజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలపల్లి శ్రీనివాస్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాళ్లగూడలో వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహం ప్రతిష్ఠ మహోత్సవం

### పాల్గొన్న కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ 119 డివిజన్ పరిధిలోని రాళ్లగూడ ప్రకాష్ నగర్ కాలనీలో రాళ్లగూడ మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్త మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి లు శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో తెల్లవారుజాము నుండే అర్చకులు బ్రతిక పూజలు చేయించి విగ్రహ ప్రతితి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, ఈశ్వరయ్య,శివ,సాగర్,సుదర్శన్, బిక్షపతి,సతీష్, సంతోష్ రెడ్డి, యాదగిరి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడి హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** గ్రామపం చాయతీ కార్మికుడి హత్య ఘటనపై నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామ పంచాయతీలో వాటర్‌మన్, డ్రైవర్‌గా పనిచేస్తున్న చాకలి మల్లయ్యను గుర్తు తెలియని దుండగులు హత్య చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు కే నరసింహ మాట్లాడుతూ... విచక్షణ రహితంగా దాడి చేసి హత్యకు పాల్పడిన నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని కోరారు. పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దుండగులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు తగిన న్యాయం చేయాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులను కోరారు.

# అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** డిప్యూటీ కమిషనర్ మాదాపూర్ సర్కిల్ కి ప్లాట్ నెంబర్ 218, 223 అయ్యప్ప సొసైటీ మాదాపూర్ డివిజన్ లో 8 అంతస్తుల అక్రమ నిర్మాణాల గురించి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి. మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో గల పైన తెలిపిన ప్లాట్లలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 8 అంతస్తులు నిర్మాణం చేసినారు కావున వెంటనే పరిశీలించి ఇట్టి అక్రమ నిర్మాణాల పైన చర్య తీసుకోగలరని అయినా కోరారు. డిప్యూటీ కమిషనర్ మాదాపూర్ సర్కిల్ కివిషయం అయ్యప్ప సొసైటీ లోని అక్రమ కట్టడాల పైన గత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది వాటిపై ఎలాంటి చర్య తీసుకోలేరని రిమైండర్ చేస్తున్నాను మా మనవి ఏమనగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో ఎలాంటి అనుమతులు లేకుండా చాలా అక్రమ కట్టడాలు జరుగుచున్నవి తెలంగాణకు ఎంతో నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది కావున తమరు స్వయంగా పరిశీలించి నా ఫిర్యాదు పైన చర్య తీసుకోగలరని కోరుచున్నాను ఒకవేళ చర్య తీసుకోకుంటే వచ్చే సోమవారం ప్రజావాణిలో సైబరాబాద్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తాను తమరి పట్టణ ప్రణాళిక విభాగంలో చాలా లోసుగులు ఉన్నవి గతంలో ఇక్కడ పనిచేసిన వారు కూడా ఇప్పటికీ ఇంకా వారి ప్రభావం చూపిస్తూ అక్రమ నిర్మాణదారుల వద్ద వసూలు చేస్తున్నట్టు పుకార్లు ఉన్నాయి కావున తమరు వెంటనే అక్రమ నిర్మాణాలను నిలిపివేసినచో అసలు విషయాలు బయటకు వస్తాయని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి కోరుచున్నాడు గత సోమవారం నాడు నేను ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు కాపీలను జత చేస్తున్నాను . ఇంకా ఇప్పుడు చాలా అక్రమ కట్టడాలు మొదలైనవి ఇట్టి అక్రమ కట్టడాలను నిలిపివేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే అయ్యప్ప సొసైటీ కి ఏదైనా పరిష్కారం చూపిస్తాడని నా యొక్క ఆలోచన కావున తమరు వెంటనే అక్రమ కట్టడాలను నిలిపివేసి ఇక్కడ గతంలో పనిచేసిన అధికారుల పైన కూడా దృష్టి సారించాలని ఆయన తెలిపారు.

# మల్లికార్జున నగర్ కాలనీలో శాస్త్రోక్తంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయ గడప పూజ

### - టీటీడీ వెంకటేశ్వర స్వామి పేరున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ గడపను అందించిన అన్య బాలకృష్ణ కవిత దంపతులు

**ఉప్పల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా సోమవారం గడప పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా జరిగింది? ఆలయ నిర్మాణ క్రమంలో గడప పూజ అనేది అత్యంత కీలకమైన పవిత్రమైన ఘట్టం ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అన్య బాలకృష్ణ కవిత దంపతులు తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి పేరు మీద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయ కడపను గడప ను అందించే అవకాశం నాకు కలిగినందుకు సంతోషంగా ఉందని అన్నారు కాలనీ వాసులందరి ఐకమత్యంతో సహకారంతో ఈ పుణ్యకార్యం నిర్విఘ్నంగా కొనసాగడం హర్షించదగ్గ విషయం లోక కళ్యాణం కోసం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందించేందుకు ఈ ఆలయ నిర్మాణం ఎంతో దోహదపడుతుంది? ఇంతటి పవిత్రమైన భక్తి కార్యక్రమంలో మమ్ములను భాగస్వామ్యం చేసి ఆహ్వానించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు కాలనీ పెద్దలకు మా



హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు ఆలయ పూజారి కన్నయ్య పంతులు ఆశీర్వాదం తీర్థప్రసాదాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో చిలుక నగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆలయ కమిటీ కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్‌లో త్రాగునీటి సమస్యపై అధికారులకు వినతిపత్రం

### - త్వరిత చర్యలకు హామీ -- త్రాగునీటి కనెక్షన్ కోసం స్థానికుల డిమాండ్



**అల్వాల్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి )** అల్వాల్ ప్రాంతంలో గుమ్మడి రామచంద్ర రెడ్డి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ పరిధిలో నెలకొన్న త్రాగునీటి కనెక్షన్ సమస్యపై ఈరోజు సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేష్ గారి నాయకత్వంలో నిర్వహించబడింది. అసోసియేషన్ సభ్యులు మరియు స్థానికులు ఎదుర్కొంటున్న త్రాగునీటి కొరత సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ విభాగం అధికారి సుజిత్ మేనేజర్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలను వివరంగా తెలియజేసి, తక్షణమే త్రాగునీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పద్మిని, అజిత్, అవినాష్ తదితరులు పాల్గొని స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో అధికారులు చురుకుగా స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్యను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్రాగునీటి కనెక్షన్ ఏర్పాటు కోసం అవసరమైన ఎస్టిమేషన్‌ను నెల రోజుల్లో సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు అధికారుల హామీపై ఆశాభావం వ్యక్తం చేస్తూ, సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించాలని కోరుతున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**చేవెళ్ల ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉత్సాహ:భరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అధ్యక్షతన, కన్వీనర్ శ్రీమతి ఎ. కవిత సమన్వయంతో కార్యక్రమం నిర్వహించారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాత స్నేహితులతో మళ్లీ కలుసుకోవడం ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. తమ అనుభవాలను పంచుకుంటూ, కళాశాల అభివృద్ధికి సహకారం అందించేందుకు ముందుకు రావాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కాంచన లత మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు కళాశాలకు గర్వకారణమని, వారి సహకారం సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. కన్వీనర్ కవిత కార్యక్రమం విజయవంతానికి



సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. సమిష్టి సహకారంతో సమ్మేళనం విజయవంతమైంది.

# కంటోన్మెంట్‌లో టి పి టి వసూళ్ల ఆలస్యం: బోర్డు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 6. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో (టి పి టి) వసూళ్లలో జరుగుతున్న నిరంతర ఆలస్యాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని బోర్డు సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్ పేర్కొన్నారు. బోర్డుకు చట్టబద్ధంగా రావలసిన ఆదాయం సమయానికి అందకపోవడం వల్ల అభివృద్ధి పనులు మరియు ప్రజా సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆమె తెలిపారు. మధ్యవర్తిత్వ వ్యవస్థ కారణంగా టి పి టి వసూళ్లలో ఆలస్యాలు జరుగుతున్నాయని, ఇది కంటోన్మెంట్ బోర్డు ఆర్థిక స్వతంత్రతను దెబ్బతీస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలంటే బోర్డు ఆర్థికంగా బలపడడం అత్యవసరమని పేర్కొన్నారు. ఇదే సమయంలో అసెంబ్లీలో శ్రీ గణేష్ మాట్లాడే అవకాశం నాలుగు సార్లు వచ్చినప్పటికీ కంటోన్మెంట్‌కు సంబంధించిన టి పి టి బకాయిల అంశాన్ని ప్రస్తావించకపోవడం దురదృష్టకరమని ఆమె అన్నారు. ప్రస్తుతం కంటోన్మెంట్ బోర్డుకు రావలసిన సుమారు రూ. 100 కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అందువల్ల (టి పి టి) ను కంటోన్మెంట్ బోర్డ్ ద్వారా నేరుగా వసూలు చేసే విధంగా తక్షణ నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు. ప్రజల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, వేగవంతమైన సేవల కోసం ఈ నిర్ణయం అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు.



# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ద్వారకామయి నగర్ లోని నూతన నిర్మాణ భవనంలో వాచ్ మెన్ గా పని చేసే మాదగాని శ్రీరాములు, తండ్రి: బిక్షం, వయస్సు 44 సంవత్సరాలు స్వగ్రామం:తాళ్ళపుసలపల్లి గ్రామం, కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా అనే అతను 4 వ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు జారి పడడంతో గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకుని వెళ్లగా అప్పటికే చనిపోయినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపినారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీస్ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించినారు.

# మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభం



**పరిగి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** పరిగిలో మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే లక్ష్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి. వెంకట రాములు, ఏయంసి వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, కౌన్సిలర్లు, మొహమ్మద్ అక్బర్ హుస్సేన్, మీర్ తహేర్ అలీ, మహమ్మద్ ఏజాజ్ పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. ఎన్విరాన్‌మెంటల్ యాక్షన్ ట్రస్ట్ ప్రతినిధులు కోర్సుల వివరాలు తెలియజేశారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయని అన్నారు.

# వేసవి త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):** జిల్లాలో వేసవి కాలంలో త్రాగునీటి కొరతను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టి ంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక కంట్ర ోల్ రూమ్‌ను ప్రారంభించారు.ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బ ం దులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. త్రాగునీటి కొరత, పైప్‌లైన్ లీకేజీలు, ట్యాంకర్ సరఫరా లోపాలు వంటి సమస్యలు తలెతి నప్పుడు వెంటనే పరిష్కారం కోసం ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడిం చారు.ప్రజలు 08416-235291 నంబర్‌కు కాల్ చేసి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని, ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరిస్తారని ఆయన తెలిపారు.



## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లోని ఈవీఎం గోడౌన్ ను సోమవారం కలెక్టర్ దీపక్ తివారి , అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీ ఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను కుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్ర త్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సంబం ధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు.ఈ కార్యక్రమములో ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హోలీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాల వేలం పాట

**-ఆసక్తి కలిగిన వ్యాపారులు కార్యాలయంలో సంప్రదించాలి**

**-మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**



**తాండూరు ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని మటన్, చికెన్, ఫిష్ దుకాణాల ద్వారా వెలువడే వ్యర్థాల తరలింపు సేకరణ కోసం తాండూర్ మున్సిపల్ శాఖ ద్వారా బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఏప్రిల్ 7న ఉదయం 11 గంటలకు తాండూరు మున్సి పల్ కార్యాలయం వద్ద చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాల రవాణా సేకరణకు సంబంధించి బహిరంగ వేలం పాట ను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా స్లాటర్ హౌస్ కూడ బహిరంగ వేలం పాట ను మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీ వేలం పాటకు అందరూ సహకరించాలని అనుకోరాదు.

## పోలీస్ కానిస్టేబుల్ పై దాడి చేసిన వ్యక్తికి 14 రోజులు రిమాండ్ ఎస్ఐ శ్రీశైలం యాదవ్

**బషీరాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలోని స్టేషన్ వెనుక విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ పై దురుసుగా ప్రవ ర్తించి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడం జరిగింది. ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి నెలలో జరిగిన ఈ ఘటనలో షకిన్ ముజియోధిన్ అనే వ్యక్తి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ పై దాడి చేసి అడ్డంకులు సృష్టించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని తాండూర్ ప్రధాన న్యాయమూర్తి ఎదుట హాజరపరచగా కోర్టు అతనికి 14 రోజులు రిమాండ్ విధించడం మైనది. పోలీస్ విధులకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు.

## తలకొండపల్లిలో నేడు తైబజార్ వేలంపాట

**తలకొండపల్లి ఏప్రిల్06 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని తైబజార్ 2026-27 నాటికి వేలంపాటను నేడు మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సర్పంచ్ అధ్యక్షన తైబజార్ వేలంపాట నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలో పాల్గొనే వారు తలకొండపల్లికి చెందిన వారై ఉండి గతంలో ఎలాంటి బకాయిలు ఉండని వారే అర్హులని వారు తెలిపారు.ఆసక్తి గల వారు రూ.వెయ్యి రుసుము చెల్లించి వేలంపాటలో పాల్గొని తైబజార్‌ను దక్కించుకొవాలని ఆయన కోరారు.తైబజార్ దక్కించుకున్న వారు మొదట్లో మూడు రోజుల్లో 50% డబ్బులు చెల్లించి మిగితా డబ్బులు 2వాయిదాలలో చెల్లించాలన్నారు.గ్రమ పంచాయతీ షరతులు మించి ప్రవర్తిస్తే పూర్తి బాధ్యత గ్రామ పంచాయతీకి ఉంటుందని పేర్కొన్నారు.తైబజార్‌లో కూరగాయలకు,పూలు,పండ్లకు రూ. 25రుపాయలు,రోజు వారి కూరగాయలకు రూ. 5,పడాలు,ఉల్లిగడ్డ, మిరపకాయలకు రూ. 40,ట్రాక్టరు రూ. 100,లారి,గూడ్స్ రూ. 250,మిని గూడ్స్ బండి రూ. 250 గ్రామ పంచాయతీ నిర్ణయించారని తెలిపారు..

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

**- నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ**

**- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా నిరుపేద ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందజేత



**తలకొండపల్లి ఏప్రిల్06 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ వెంకటాపూర్ గ్రామపంచాయతీలో నిరుపేద కుటుంబానికి చెందిన భాష మోని చంద్రయ్య ఇంటి స్లాబ్ నిర్మాణానికి రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తమ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా బాషమోని చంద్రయ్య ఇంటి స్లాబ్ కోసం స్టీల్,సిమెంట్‌ను సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుజ్జురి పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఉప సర్పంచ్ చంద్రశేఖర్,మొగిలి చెట్టి మహేష్,గౌర్రె మల్లేష్,మక్త శేఖర్,బైరపాక ఇందిరమ్మ,లాల య్యజరుపుల శ్రీను,ఆయిల్ పావని శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లి లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**-కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు**



**మొయినాబాద్ : ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 9వ వార్డు కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ స్థాపకుల సేవలను స్మరించుకుంటూ నాయకులు ప్రసంగించారు.ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ కార్యకర్తలు కలిసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. అవసరమైన వారికి సహాయం అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దప్పు శ్రీనివాస్, కుమ్మరి వెంకటేష్, ఈదుల కంటి ముకుంద్ ముదిరాజ్, మంగలి బాల్ రాజ్, కుమ్మరి శ్రీకాంత్, న్యాలటి వెంకటేష్, డాక్టర్ అల్లం సాయి కిరణ్ గౌడ్, పరమేష్ యాదవ్, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలతో యెన్కెపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు,